జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ఆదివారం | 12-07-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 730 పేజీలు: 4 వెల : రూ.7





# బుల్లెట్ ఢీకొని గొర్రెల కాపరి మృతి

- పలాస ఇండస్ట్రీ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం
- కన్నీరుమున్నీరవుతున్న కుటుంబసభ్యులు

పలాస, జులై 11 (వార్త): సూదికొండ గ్రామానికి చెందిన దుబ్బ దానయ్య (40) ను ఓ ద్విచక్రవాహనం ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందినట్లు కాశీబుగ్గ ఎస్సై సునీల్ తెలిపారు. పోలీసులు కథనం మేరకు ఇండస్ట్రీ ఏరియా నుంచి సూదికొండ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సిద్ధార్థ త్యాడి బుల్లెట్ బండిపై వస్తుండగా, రోడ్డు దాటుతున్న దుబ్బ దానయ్యను బలంగా ఢీకొన డంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ పై తరలించారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు గొర్రెలు కాపరిగా జీవనం కొనసాగించేవాడిని తెలిపారు. ఈ సమాచారం అందు కుని ఘటనా స్థలానికి చేరుకున్న కాశీబుగ్గ పోలీసులు చేరుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి తండ్రి కర్రెయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా మృతుడు కుటుంబానికి.. సిద్ధార్థకు మధ్య పెద్దల సమక్షంలో రాజీ చేసుకున్నట్లు తెలుస్తోంది.

భార్య మందలింపు..

# భర్త ఆత్మహత్యాయత్నం

- పేలుమందు తాగి తీవ్ర అస్వస్థత.. రిమ్స్‌కు తరలింపు

**నరసన్నపేట, జులై 11 (వార్త):** మద్యం సేవించడం మానుకోవాలని భార్య మందలించడంతో ఓ వ్యక్తి పేలుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నరసన్నపేటలో శనివారం చోటుచేసుకుంది. పోలీ సులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. నరసన్నపేట మండలం యాతపేట గ్రామానికి చెందిన రాపూరి రాజు ప్లాస్టిక్ వస్తువులు సేకరించి జీవనం సాగిస్తున్నాడు. మద్యం సేవించే అలవాటు ఉండటంతో తరచూ కుటుంబంలో వివాదాలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో మద్యం తాగొద్దని భార్య కళ్యాణి మంద లించడంతో మనస్తాపానికి గురైన రాజు ఇంట్లో ఉన్న పేలుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు వెంటనే గుర్తించి స్థానిక



ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు సమా చారం. ఈ ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



# జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు క్రీడాకారుల ఎంపిక

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పోటీలు
- రాష్ట్ర స్థాయి పోటీలకు 20 మంది ఎంపిక -
- జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్

**నరసన్నపేట, జులై 11(వార్త):** జిల్లాస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ప్రతిభా వంతులైన క్రీడాకారులను ఎంపిక చేసే ప్రక్రియను శనివారం నరసన్న పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించినట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముని శ్రీనివాస్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 18 సంవత్సరాలు దాటిన సుమారు 30 మంది ఫుట్‌బాల్ క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. క్రీడాకారుల ప్రతిభ, ఫిట్‌నెస్, నైపుణ్యాలను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయిలో జరిగే ఫుట్‌బాల్ పోటీలకు పంపి స్తామని ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పించడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఫుట్‌బాల్ క్రీడ అభివృద్ధికి అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని, యువ క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# ముగ్గురినీ బలిగొన్న విషాదం

- మర్రివలసలో తల్లి, ఇద్దరు కుమార్తెల మృతి
- ఆర్థిక ఇబ్బందులే కారణమని స్థానికుల అనుమానం

జలుమూరు, జులై 11 (వార్త): జలుమూరు మండలం మర్రివలస గ్రామంలో విషాదాంతానికి దారితీసిన తల్లి, ఇద్దరు కుమార్తెల ఆత్మహత్యాయత్న ఘటనలో చివరకు ముగ్గురూ మృతి చెందారు. గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలో శ్రీకాకు ళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ముద్ద సరస్వతి శనివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో మృతి చెందడంతో మృతుల సంఖ్య మూడుకు చేరింది. గ్రామానికి చెందిన ముద్ద దాలెప్పమ్మ, ఆమె కుమార్తెలు దాలెమ్మ, సరస్వతి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన రోజే దాలెప్పమ్మ, అనంతరం దాలెమ్మ మృతి చెందగా, మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించిన సరస్వతి చికిత్స పొందుతూ కన్ను మూసింది. స్థానికుల కథనం ప్రకారం కుటుంబ పెద్ద అప్పయ్య నాలుగు నెలల క్రితం మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర కష్టాల్లో పడింది. అప్పటి నుంచి ఇంట్లో వరుసగా అనారోగ్య సమస్యలు ఎదురవుతుండడంతో పాటు కుటుంబ పోషణ భారం పెరగడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు గ్రామస్థులు చెబుతున్నారు. కొందరు గ్రామస్థులు తండ్రి ఆత్మ వెంటాడుతోందనే భయంతో మంత్ర గాళ్లతో పూజలు కూడా చేయించినట్లు పేర్కొంటున్నారు. అయితే ఈ ప్రచారాలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. ప్రాథమిక సమాచారం మేరకు మగ దిక్కు లేకపోవడం, తీవ్ర ఆర్థిక ఇబ్బందులే ఈ విషాదానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఈ ఘటన మర్రివలసలో తీవ్ర విషాదాన్ని నింపింది.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం






### ఉపాధ్యాయ సమస్యలపై పోరాటానికి

# ఫ్యాప్టో సిద్ధం

**- స్కూల్ టీచర్స్ అసోసియేషన్(ఏపీఎస్టీఏ)మద్దతు**



**పలాస, జులై 11 (వార్త):** ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఫ్యాప్టో ఇచ్చిన పోరాటానికి స్కూల్ టీచర్స్ అసోసియేషన్(ఏపీఎస్టీఏ) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినాన చందనరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలిపురి విష్ణమూర్తిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్నెండవ పీఆర్సీ కమీషన్ ను వెంటనే నియమించాలని, ముప్పై శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బకాయిలన్నీ చెల్లించాలని, జూలై 14న జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే రాష్ట్రవ్యాప్త భారీ నిరసన కార్యక్రమంలో తమ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధనేతర విధులు, విద్యాశక్తి/పి-4 వంటి కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులకు పూర్తి మినహాయింపు ఇవ్వాలని, 12వ పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) వెంటనే అమలు చేసి, పెండింగ్ డీఏలు, అరేర్లు విడుదల చేయాలని, సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి, 2003 డీఎస్సీ తర్వాత నియమితులైన ఉపాధ్యాయులకు ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) వర్తింపజేయాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు, పదోన్నతులు, బదిలీలలో పారదర్శకత, రాజకీయ ప్రభావం లేకుండా చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కంపాషనేట్ గ్రౌండ్స్‌లో ఉద్యోగాలు, 1998, 2008 డీఎస్సీ బ్యాచ్‌ల ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ, పెండింగ్ పోస్టింగ్ ఆర్డర్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉపాధ్యాయుల రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

**పలాస, జులై 11 (వార్త):** ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా, ప్రపంచ శాంతి కోరుకునే విధంగా విద్యార్థులు, యువత ఆలోచనలు పెంచుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐఎఫ్ టియు) జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్(పిపి)విద్యార్థులను పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యూ రాష్ట్ర విజ్ఞా,వైజ్ఞానిక తరగతులలో భాగంగా రెండవ రోజు జాతీయ -అంతర్జాతీయ పరిస్థితులు అనే అంశం మీద పి .ప్రసాదు శనివారం తరగతులను ప్రారంభించారు. ఈ తరగతులకు పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అంకన్న(కడప) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పి.ప్రసాద్ (పిపి )మాట్లాడుతూ ప్రపంచ పెద్దన్నగా తనుకుతాను ప్రకటించుకుంటున్న అమెరికా, మూడో ప్రపంచ దేశాలపై, ప్రధానంగా గల్ఫ్ దేశాలను అదిరిస్తూ, బెదిరిస్తూ తన వద్ద ఉన్న మిలిటరీని ఉపయోగించి, చిన్నచిన్న దేశాల మీద యుద్ధాలను చేస్తూ వాటిని ఆక్రమిస్తుంది అన్నారు. ఈ క్రమంలోనే అతి చిన్న దేశమైన ఇరాన్ మీద భయంకరంగా దాడులు చేస్తూ, ఆ దేశంలోని వందలాదిమంది సాధారణ ప్రజలను చంపుతూ, భావితరాలకు పునాదులైన చిన్న పిల్లల సైతం చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరొకవైపు చైనా, జపాన్, రష్యాలు కూడా ప్రపంచ ఆధిపత్యం కోసం, మూడో ప్రపంచ యుద్ధానికిసై అంటున్నాయని, దీనివల్ల అంతిమంగా నష్టపోయేది పేద ప్రజలు, సామాన్య ప్రజలకే ప్రమాదం అన్నారు. విద్యార్థులు, యువత ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా నిలబడాలని, అదే నిజమైన ఆ దేశభక్తి అని పిలుపునిచ్చారు. అనంతరం రెండవ సెషన్ గా. పిడిఎస్ యు చరిత్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వినోద్ కుమార్, ఈ తరగతుల సంఘము రాష్ట్ర సహాయ కార్యదర్శి కాకి.నాని అధ్యక్షత వహించారు. ఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ 1970 దశకంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ



కేంద్రంగా ఏర్పడిన పిడిఎస్ యూ అనతికాలంలోనే విద్యార్థుల వద్దకు చేరువైందన్నారు. ఎమర్జెన్సీ చీకటి పాలనను ఎత్తి పడుతూ ఎంతోమంది విద్యార్థులు అమరులైన, వారి ఆశయాలను ఇంకా ముందు ముందుకే తీసుకెళుతుంది అన్నారు. 1972లో కామ్రేడ్ జార్జిరెడ్డిని చంపేసిన మతోన్మాదులే నేడు కేంద్రంలో అధికారంలో ఉండి దేశంలో మత ఘర్షణలు సృష్టిస్తూ, యూనివర్సిటీలలో కులోన్మాద దాడులు చేస్తుందన్నారు. పిడిఎస్ యూ ఏర్పడి 52 సంవత్సరాలు కావస్తుందని, ఈ 52 సంవత్సరాల కాలంలో విద్యారంగంలో పేను మార్పులు వస్తున్న వేల, విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడే ఆందోళనలు చేస్తుందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు వస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కాషాయకరణ, కార్పొరేటీకరణతో పాటు జ్యోతిష్యం, భూత వైద్యం లాంటి వాటికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ముగింపు ఉపన్యాసం చేస్తూ రెండు రోజులపాటు విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న అంశాలను తమ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను వారసత్వంగా స్వీకరించి, భవిష్యత్తు పోరాటాలకు బాటలు వేసుకోవాలని, జార్జిరెడ్డి మొదలుకొని చాగంటి భాస్కరరావు, దేవినేని మల్లికార్జున్ ల విప్లవ అమరత్వస్ఫూర్తిని ఎత్తి పట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు విశ్లేషణ చేస్తూ, శాస్త్రీయ విద్య సాధన ధ్యేయంగా పోరాడాలి అన్నారు. కేంద్రంలో మోడీ వచ్చిన ఈ 12 ఏళ్ల కాలంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని, దీనికి వ్యతిరేకంగా అనేక మంది యువత నేడు రోడ్లెక్కి ప్రభుత్వం మీద కొట్లాడుతుందన్నారు. మోడీ ప్రభుత్వానికి భారత సంపద మొత్తం అదాని, అంబానీకే అప్పచెబుతూ, విద్యార్థులు, యువజనులు, రైతులకు కళ్ళల్లో కారం పెడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులు కేవలం చదువులు మాత్రమే కాకుండా, సమాజంలో పేద ప్రజలు పడుతున్న కష్టాలను చవిచూడాలని, వారి విముక్తి కోసం జరుగుతున్న పోరాటాలలో విద్యార్థులు యువత ముందు వరసలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కే భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ సునీల్ అంకన్న నాని రాజేష్ మహేంద్ర బాబు వీరేంద్రప్రసాద్, అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు బాలకృష్ణ, భీమారావు, వీరస్వామి, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరమ్మ, కుసుమ, జగన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురుభక్తి చాటుకున్న పూర్వ విద్యార్థి

**-నిరుపేద విద్యార్థిగా మొదలైన ప్రయాణం... నేడు విదేశాల్లో ఉన్నతోద్యోగం**

**- ఏటా విద్యాసంస్థకు చేయూతనందిస్తూ కృతజ్ఞత చాటుకుంటున్న దశమంతుల సూర్యనారాయణ**



**పలాస, జులై 11 (వార్త):** గురువు చేసిన మేలును జీవితాంతం గుర్తుంచుకుని కృతజ్ఞతతో ప్రతిఫలం అందించడం అరుదుగా కనిపించే ఈ కాలంలో, పూర్వపు ప్రతిభ జూనియర్ కళాశాల, షిరిడీ సాయి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి దశమంతుల సూర్యనారాయణ తన గురుభక్తిని మరోసారి కార్యరూపంలో చాటుకున్నారు. నిరుపేద విద్యార్థి నుంచి విజయవంతమైన ప్రస్థానం. నిరుపేద కుటుంబంలో జన్మించిన సూర్యనారాయణకు ఉన్నత విద్య కొనసాగించడం ఒక సవాలుగా మారిన సమయంలో, ప్రతిభ జూనియర్ కళాశాల, షిరిడీ సాయి డిగ్రీ కళాశాల యాజమాన్యం అండగా నిలిచింది. ప్రస్తుత మదర్ థెరీసా హైస్కూల్ ప్రిన్సిపాల్ వజ్జ గంగాభవాని, ఏపీటీపీసీ చైర్మన్ ఉ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబురావు అందించిన ప్రోత్సాహం, సహకారం, చేయూతతో ఆయన ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యను విజయవంతంగా పూర్తిచేశారు. విదేశాల్లో ఉద్యోగం... కానీ గురువులను మరువని మనసు. విద్యతో జీవితాన్ని మలుచుకున్న సూర్యనారాయణ ప్రస్తుతం విదేశాల్లో ఉన్నతస్థాయి ఉద్యోగంలో కొనసాగుతున్నారు. అయినప్పటికీ తన విజయానికి పునాది వేసిన గురువులను, తన విద్యాసంస్థను మరువకుండా ప్రతి ఏడాది స్వదేశానికి వచ్చినప్పుడల్లా తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ గురుదక్షిణ సమర్పించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. మదర్ థెరీసా హైస్కూల్‌లో గురుదక్షిణ అందజేశారు. ఈ ఏడాది కూడా మదర్ థెరీసా హైస్కూల్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వజ్జ గంగాభవాని, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావులకు తన ఉడతాభక్తి కానుకను అందజేసి గురుదక్షిణ సమర్పించారు. గురు--శిష్య బంధానికి నిలువెత్తు నిదర్శనం.. గురువు చేసిన మేలును జీవితాంతం గుర్తుంచుకుని కృతజ్ఞతతో స్పందించడం ప్రతి విద్యార్థికి ఆదర్శమని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. నేటి యువతకు దశమంతుల సూర్యనారాయణ ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆయన గురుభక్తి భావితరాలకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. "సీతారాములకు హనుమంతునిలా కాకపోయినా... ఒక ఉడతలా నా వంతు సేవ చేయాలనే భావనతో చేస్తున్న ఈ చిన్న ప్రయత్నమే నా గురుదక్షిణ" అనే సూర్యనారాయణ భావన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# వాస్తవాలతో సమాధానమివ్వండి

**- పలాస ఎమ్మెల్యే రెండేళ్ల పాలనపై దువ్వాడ శ్రీధర్ ప్రజా చార్జ్‌షీట్**

**- అక్రమాలు, నెరవేరని హామీలు, జీడి పరిశ్రమ సంక్షోభం, పెరిగిన పన్నులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు**



**పలాస, జులై 11 (వార్త):** పలాస ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలు వద్దు.. వాస్తవాలతో సమాధానం చెప్పాలని ప్రముఖ న్యాయవాది, వైయస్సార్సీపీ సీనియర్ నేత, పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా) కోరారు. పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే రెండేళ్ల పాలనపై కీలకమైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. శనివారం ఆయన పలాసలో తన స్వగృహములో ఎమ్మెల్యే రెండేళ్ల పాలనపై ప్రజా ఛార్జ్ షీట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో పలాస ఎమ్మెల్యే సాధించిన అభివృద్ధి ఇదేనా అని ప్రజల తరఫున నిలదీశారు. ఈ రెండేళ్ల పాలనలో అభివృద్ధి కంటే అక్రమాలే ఎక్కువగా జరిగాయని ఆయన ఆరోపించారు. గత రెండేళ్లుగా అర్ధరాత్రి గ్రావెల్ అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోందని తెలిపారు. ఈ అక్రమాలను చిత్రీకరిస్తున్న బిఆర్ కె ఛానెల్ పలాస రిపోర్టర్ యవ్వారి తిరుమలపై దాడి జరగడం ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కలవరపెడుతోందన్నారు. పాత్రికేయులపై దాడులు మీడియా స్వేచ్ఛపై దాడితో సమానమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మువ్వల నాగేష్ కుటుంబానికి 100 రోజుల్లో న్యాయం చేస్తామని బహిరంగంగా హామీ ఇచ్చారని, అయితే సుమారు 760 రోజులు గడిచినా నేటికీ న్యాయం జరగలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను తప్పడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. బాధిత కుటుంబం నేటికీ న్యాయం కోసం ఎదురుచూస్తోందని గుర్తు చేశారు. జీడిపిక్కలు, జీడిపప్పుపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అమలు చేస్తున్న డబుల్ ఆన్‌లైన్ ఈ-ట్రాన్స్‌పోర్ట్ విధానం వల్ల పలాస జీడి పరిశ్రమ తీవ్ర నష్టాలను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం కారణంగా పలాస జీడి వ్యాపారులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. వేలాది కుటుంబాల జీవనోపాధికి గండి పడుతోందని, ప్రభుత్వం వెంటనే ఈ విధానాన్ని సమీక్షించాలని డిమాండ్ చేశారు. పలాసకు జిల్లా హోదా ఏర్పాటుకు వచ్చిన అవకాశాన్ని చివరి క్షణంలో కోల్పోయేలా చేశారని ఆరోపించారు. పలాస ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన జిల్లా హోదాను తుంగలో తొక్కారని మండిపడ్డారు. జిల్లా ఏర్పడితే పలాస, కాశీబుగ్గ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభించేదని, కానీ రాజకీయ స్వార్థంతో ఆ అవకాశాన్ని చేజార్చారని విమర్శించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ప్రతి సంవత్సరం 15% ఇంటి పన్ను పెంచి ప్రజలపై అదనపు భారం మోపారని తెలిపారు. ఇప్పటికే నిత్యావసర ధరల పెరుగుదలతో ఇబ్బందిపడుతున్న సామాన్య ప్రజలపై ఇది మరింత భారమని అన్నారు. పన్నుల పెంపు ద్వారా వసూలు చేసిన సొమ్మును ప్రజా సంక్షేమానికి ఉపయోగించకుండా దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. మద్యం సిండికేట్‌ల కారణంగా నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు విస్తరించాయని, పలాస నియోజకవర్గంలోని మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు పెద్దఎత్తున వస్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ ఎమ్మెల్యే ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. బెల్ట్ షాపుల వల్ల యువత చెడు మార్గం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని సూచించారు. అక్రమాలపై వస్తున్న ఆరోపణలు, పాత్రికేయుల భద్రతపై ఆందోళనలు, జీడి పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెరుగుతున్న పన్నుల భారం, నెరవేరని హామీలు ఇవన్నీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అంశాలని స్పష్టం చేశారు. తాను లేవనెత్తిన ఈ అంశాలకు ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలకు దిగకుండా, ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలతో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థితప్రజ్ఞత, రాజకీయ పరిణతి ఉంటే ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉండాలని, రాజకీయాలు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసం, ప్రజా ప్రయోజనం, నిజం మాత్రమే శాశ్వతమని దువ్వాడ శ్రీధర్ బాబా స్పష్టం చేశారు.

# సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జి.సిగడాం, జులై 11 (వార్త):** సర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎచ్చెర్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వినాయకం కోరారు. శనివారం ఎస్ పి ఆర్ పురం గ్రామ పోలికేంద్రం 42ను మరియు పలు సచివాలయాల పరిధిలో ఓటర్ల నమోదు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియపై సమీక్షించారు.వివిధ పోలింగ్ స్టేషన్ల జరుగుతున్న నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా న మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రక్షాళనకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రి యకు గడువు సమీపిస్తోందని ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో క్షేత్రస్థాయిలో అధికారులు స్థాయిలో అధికారులు రంగలోనికి దిగారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సర్‌ను వేగవంతం చేసేందుకు బీఎల్ఓలతో పాటు పంచాయతీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బందిని పురమాయిస్తున్నామని చెప్పారు.

తహసీల్దార్ ఎం. సరిత మాట్లాడుతూ మండల 31 పంచాయితీల్లో 47,284 ఓట్లులకు గాను 41,650 ఓట్లలను డిజిటలైజేషన్ చేశామని, మరణించనవారు, డ్యూప్లికేట్, తదితర సంబందిచిన మినహాయింపంగా 3094 ఓట్లు పోగా ఇంకా 5240 ఓట్లులను సర్వే చేయాల్సి ఉందని ఇప్పటి వరకు 94% సర్వే పూర్తి చేశామని తెలిపారు. ఇంకా శర వేగంతో ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపు పూర్తి స్థాయిలో పూర్తి చేస్తామని అన్నారు. గ్రామపంచాయతీలు, ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశామని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాలను ప్రామాణికంగా తీసుకుని డబుల్ ఓటర్లు, అనర్హులు, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపుతోపాటు 18 ఏళ్లు నిండిన అర్హులైన కొత్త ఓటర్ల నమోదు చేపడుతున్నారు. వారితో పాటు సాయి బాబు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పలువులు ఉన్నారు.





# పెరటి తోటలకు పెంటగత్తంతో మేలు

**మందస, జులై 11(వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో పెరటి తోటలను పెంటగత్త వేసి పండిస్తేనే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వెలుగు గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండల వెలుగు కార్యాలయంలో జరిగిన పుస్తక నిర్వహణ పై అవగాహన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ సంఘ సభ్యురాలు కూడా కిచెన్ గార్డెన్ ను తన పెరటిలో పెంట గత్తం వేసి ఆకుకూరలు, కాయకూరలు స్వయంగా ఏ విధమైన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండా పండిస్తూ ఆరోగ్యంగా ఉండవచ్చని అవగాహన కల్పించారు. ఇంటికి కొద్దిపాటి దూరంలో అయినా, 5 లేదా 10 సెంట్ల మెట్టులో షేడ్ నెట్ వేసుకొని న్యూట్రీ గార్డెన్స్ విరివిగా పెంచడం బాగా లాభదాయకమన్నారు. స్థానిక ఎఫ్.పీ.ఓ. ద్వారా కూరగాయలు పండించడానికి విత్తనాలు పాకెట్స్ తెప్పించి, పంపిణీ చేయించారు. ప్రతీ కుటుంబానికి కూడా ఒక కరివేపాకు, మునగ, అరటి, జామ, బొప్పాయి మొదలగు పండ్లు మొక్కలు ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ తారక మోహన్, ఎఫ్.పీ.ఓ. అకౌంటెంట్ భాగ్యలక్ష్మితో పాటు వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.ఓ.ఏ.లు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





# ఎరువులు సకాలంలో అందించడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే గౌతు శిరీష**

**మందస, జులై 11(వార్త):** రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడమే ప్రభుత్వ లక్ష్యం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలంలోని బాలిగాం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎరువుల పంపిణీ కార్యక్రమంలో పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషా రైతులకు ఎరువులను పంపిణీ చేసి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం సాంకేతిక సూచనలు అందించాలని సూచించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అందించే సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మీ భూమి మీ హక్కులో భాగంగా రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాసుబుక్కులు పంపిణీ,అన్నదాత సుఖీభవ పథకం కింద సకాలంలో రైతులు ఖాతాలో డబ్బులు, అలాగే మందస మండలానికి ఈ విడతగా 500 టన్నులు విత్తనాలు రైతులకు అందిస్తున్నందుకు స్థానిక రైతులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. శాసనసభ్యురాలు శిరీషాకు కృతజ్ఞతలు తెలియజేసారు కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు, టీడీపీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, బాలిగాం, మందస పీఏసీఎస్ అధ్యక్షులు లబ్బ రుద్రయ్య, తమరియా భాస్కరరావు, ఎంపీడీవో వై.వెంకటరమణ, బి.శ్రీహరిబాబు, అగ్రికల్చర్ ఏడి వై.శారద, మందస మండల కూటమి ముఖ్య నాయకులు వ్యవసాయ శాఖాధికారులు, సహకార సంఘం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.




రెండు వారాలుగా..

# వెలగని వీధి దీపాలు


**- రైవాడ గిరిజన గ్రామంలో చీకట్లు..**

**- విష జంతువుల భయంతో ప్రజల ఆందోళన**

**- పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

**సారవకోట, జులై 11 (వార్త):** గొర్రిబంద పంచాయతీ పరిధిలోని రైవాడ గిరిజన గ్రామంలో గత రెండు వారాలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో గ్రామమంతా చీకటిమయంగా మారడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామం కొండ ప్రాంతానికి ఆనుకుని ఉండటంతో రాత్రి సమయంలో పాములు, తేళ్లు వంటి విషజంతువులు గ్రామంలోకి వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో బయటకు వెళ్లేందుకు భయపడాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాల సమస్యపై పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టి వీధి దీపాలను పునరుద్ధరించాలని కోరుతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో విద్యుత్ వెలుగులు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# భారీ వృక్షం కూలి నాలుగు విద్యుత్ స్తంభాలు ధ్వంసం

**-సకాలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో తప్పిన ప్రమాదం**

**- ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు**



**నరసన్నపేట, జులై 11 (వార్త):** నరసన్నపేట పట్టణంలోని ఆదివారపు పేట వీధిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భారీ వృక్షం అకస్మాత్తుగా కూలిపోవడంతో నాలుగు విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. అయితే ప్రమాదం జరిగిన వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పిందని విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) బి. రామ్ చరణ్ గుప్తా తెలిపారు. భారీ శబ్దంతో వృక్షం కూలిపోవడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వృక్షం నేరుగా విద్యుత్ స్తంభాలపై పడటంతో స్తంభాలు విరిగిపోగా, విద్యుత్ తీగలు నేలపై పడిపోయాయి. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి సహాయక చర్యలు చేపట్టారు. అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఎలాంటి విద్యుత్ ప్రమాదం చోటుచేసుకోలేదని అధికారులు తెలిపారు. ఘటన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో గాయాలు గానీ, ప్రాణనష్టం గానీ సంభవించక పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ధ్వంసమైన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. స్థానికులు కూడా విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు.

# గ్రామాలు.. అపారిశుధ్యమయం

**- చెత్తాచెదారంతో దుర్వాసన**

**- ప్రజల ఆందోళన**

**- పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి**

**జలుమూరు, జులై 11 (వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకు అపరిశుభ్రత పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా జలుమూరు మండల కేంద్రంతో పాటు సారవకోట వంటి గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పరిసరాలు దయనీయంగా మారాయని వాపోతున్నారు. ప్రధాన రహదారులు, వీధుల పక్కన చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం, సకాలంలో చెత్త తొలగింపు చేపట్టకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు చెబుతున్నారు. ఆ మార్గంలో నడిచి వెళ్లడమే కష్టంగా మారిందని, దుర్గంధం కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొంటున్నారు. వేసవి కాలంలో చెత్త పేరుకుపోవడం వల్ల ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అభిప్రాయపడుతు న్నారు. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది వెంటనే స్పందించి చెత్తను తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జనాభా పెరుగుదలతో ..

# అనర్థాలు తప్పవు

**- విద్యార్థులకు అవగాహన కల్పించిన డాక్టర్ నల్లి రవికుమార్**

**- గంగివలస కేజీబీవీలో అవగాహన కార్యక్రమం**

**పోలాకి, జులై 11 (వార్త):** అదుపు లేని జనాభా పెరుగుదల భవిష్యత్తులో అనేక సామాజిక, ఆర్థిక సమస్యలకు దారితీస్తుందని పోలాకి ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవికుమార్ అన్నారు. శనివారం గంగివలస కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనాభా పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, సహజ వనరులు పెరగకపోతే తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. జనాభా విపరీతంగా పెరగడం వల్ల ఆహార కొరత, నిరుద్యోగం, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలు మరింత తీవ్రమవుతాయని వివరించారు. సహజ వనరులను పరిరక్షించుకోవడంతో పాటు కుటుంబ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఆకలి మరణాలు వంటి తీవ్రమైన పరిస్థితులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు సమాజంలో అవగాహన కల్పించే బాధ్యతను కూడా తీసుకోవాలని, జనాభా నియంత్రణపై సరైన సమాచారాన్ని కుటుంబ సభ్యులకు, ప్రజలకు చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆక్రమణలతో అధ్వానంగా చేతిపంపు పరిసరాలు

**-ఆదివారంపేట జంక్షన్‌లో అపరిశుభ్రతతో ప్రజలకు ఇబ్బందులు**

**-ఆక్రమణలు తొలగించి ప్లాట్‌ఫామ్ నిర్మించాలని స్థానికుల విజ్ఞప్తి**

**నరసన్నపేట, జులై 11 (వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని ఆదివారంపేట జంక్షన్‌లో ఉన్న ప్రభుత్వ చేతిపంపు పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేతిపంపు చుట్టూ పిచ్చిమొక్కలు పెరగడంతో పాటు ఆక్రమణలు పెరిగిపోవడంతో తాగునీటి కోసం వెళ్లే ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలకు అవసరమైన తాగునీటి వనరుగా ఉన్న చేతిపంపు నిర్వహణను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరిసరాల్లో పిచ్చిమొక్కలు, చెత్త పేరుకుపోవడంతో చేతిపంపు వద్దకు చేరుకోవడమే కష్టంగా మారిందని వాపోతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అపరిశుభ్రత కారణంగా దోమలు, క్రిమికీటకాలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చేతిపంపు పరిసరాలను శుభ్రపరిచి, ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నారు. అలాగే చేతిపంపు చుట్టూ శాశ్వత ప్లాట్‌ఫామ్ నిర్మించి, తాగునీటి వసతి వినియోగానికి అనుకూలంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## అంపురం శ్మశానవాటికకు
# విద్యుత్ సౌకర్యం

**కంచిలి, జులై 11(వార్త):** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అంపురం గ్రామం స్మశాన వాటికకు ఎట్టకేలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ మేరకు శనివారం ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి బల్బులు,ట్రాన్స్ఫార్మర్, మొదలైన వాటిని కూడా సమకూర్చారు. ఇందుకోసం మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కృషితో పూర్తయిన ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జీ.కృష్ణారావు, ఏ.కూర్మారావు, ఎం.పోలయ్య,జి. త్రినాథ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ కార్యాలయం వద్ద మురుగు నిల్వ

- చిన్నపాటి వర్షానికే దుర్వాసన
- రాకపోకలకు అంతరాయం
- పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి

**నరసన్నపేట, జులై 11 (వార్త):** నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శు క్రవారం కురిసిన స్వల్ప వర్షానికే కార్యాలయం పరిసర ప్రాంతంలో మురుగునీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపారు. ప్రతిసారి వర్షం కురిసినప్పుడు ఇదే పరిస్థితి నెలకొంటోందని, నీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్డుపైనే నిలిచిపోతుందని స్థానికులు పేర్కొన్నారు. నిల్వ నీటిలో పందులు సంచరిస్తుండటంతో దుర్వాసన మరింత తీవ్రంగా మారి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్య పరిష్కారంపై దృష్టి సారించడం లేదని స్థానికులు ఆరోపించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మురుగునీటి నిల్వలను తొలగించడంతో పాటు శాశ్వతంగా నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచి పారిశు ద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.ంద

# నరసన్నపేట ఎస్ఐ-2గా లక్ష్మీనారాయణ



- బాధ్యతల స్వీకరణ
- శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని వెల్లడి
- నూతన ఎస్ఐకి పోలీసు సిబ్బంది అభినందనలు

**నరసన్నపేట, జులై 11 (వార్త):** నరసన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ–2గా వి. లక్ష్మీనారాయణ శు క్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన పోలీసు సిబ్బందితో సమావేశమై తన విధి నిర్వహణకు సంబంధించిన ప్రాధాన్యతలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో జలుమూరు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహించానని తెలిపారు. అనంతరం ఎస్ఐగా శిక్షణ పూర్తి చేసి ప్రస్తుతం నరసన్నపేటలో ఎస్ఐ–2గా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని పేర్కొంటూ, పోలీసు సిబ్బంది సహకారంతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గణేశ్‌తో పాటు పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ వి. లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

# 'సర్' డిజిటలైజేషన్ వేగవంతం

- 91 శాతం ప్రగతితో జిల్లాలో నరసన్నపేటకు తొలి స్థానం
- ఈనెల 14 నాటికి పూర్తి వివరాలు
- ఈఆర్టీ జయదేవి

**నరసన్నపేట, జులై 11 (వార్త):** 'సర్' కార్యక్రమంలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తున్నామని ఈఆర్టీ జయదేవి తెలిపారు. శనివారం నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సిబ్బంది సమన్వయంతో పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం 91 శాతం ప్రగతిని నమోదు చేసి జిల్లాలో నరసన్నపేట మొదటి స్థానంలో నిలిచిందని ఆమె వెల్లడించారు. సిబ్బంది సమిష్టి కృషి వల్ల ఈ స్థాయి పురోగతి సాధ్యమైందని అభినందించారు. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం డబుల్ ఎంట్రీలు, శాశ్వత వలసలు (పర్మినెంట్ మైగ్రేషన్), మరణాల నమోదులు కలిపి సుమారు 8 వేల వరకు కేసులు ఉన్నాయని తెలిపారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ డేటా ధ్రువీకరణ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ఈనెల 14వ తేదీ నాటికి పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని, అప్పటి వరకు నమోదైన సమాచారాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి తుది జాబితా సిద్ధం చేస్తామని ఈఆర్టీ జయదేవ్ పేర్కొన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో 1494 కేసుల రాజీ



**పలాస, జులై 11 (వార్త):** జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1494 కేసులు రాజీ అయినట్లు పలాస జూనియర్ సివిల్ జడ్జి యూ. మాధురి తెలియజేసారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ సివిల్ దావాలు 11, ఎక్సైజ్ కేసులు51, మనోవర్తి కేసు1, గృహహింస కేసులు2, చెక్ బౌన్స్ కేసులు10, పెట్టీ కేసులు 1334, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు30, క్రిమినల్ కేసులో జరినామా విధించిన కేసులు 55, అని జూనియర్ జడ్జి తెలిపారు. ఈ సందర్భంగా కక్షిదారులందరకు ఉచితంగా పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రమేష్, కాశీబుగ్గ సీఐ రామకృష్ణ, కాశిబుగ్గ రూరల్ సీఐ, ఎక్సైజ్ సీఐ, న్యాయవాదులు పెద్ద ఎత్తున కక్షిదారులు పాల్గొన్నారు.

# స్వర కోకిల.. జానకి మృతి



స్వరనీలాకాశములో గానామృత
వర్షం కురిపించిన
కమ్మని గొంతుక నేడు
మూగబోయింది!

ఏడు దశాబ్దాల మృదుమధుర స్వరం
అనంత వాయువుల్లో
కలిసిపోయింది!

చిరునవ్వుల పాటల సవ్వడి
విన్నంతనే పులకించిన మనోహరం..
విరహగీతాన కన్నీరుడుకుతుంది...
చిలిపి పాటల చిరునవ్వుల
పులకింతలు,
భక్తి భావనల పరవశించిన
తన్మయత్వాలు...ఆమె పాటలు,
భాష ఏదైతేనేం,
పాడిన ప్రతి పాట ఒక అమర కావ్యం.
సంగీత సామ్రాజ్యపు అలివేణి,

మృదుమధుర గాన సుధావాహిని...
వలపుల సవ్వడికి వన్నె తెచ్చిన
రాగరంజని,
విరహ వేదనను కన్నీటితో తడిపిన
స్వరవాహిని!
భాషల సరిహద్దులు దాటిన
భావగంగ,
స్వర సామ్రాజ్యాన్ని వదిలి,
కైలాస గిరులకై సాగిపోయిందా
గాన తపస్విని..
రూపం కనుమరుగైనా రాగం
అమరం,
ఆమె పాడిన ప్రతి పల్లవి ఒక అమృత
భాండం,అందుకేనేమో
దేవతలు అమరత్వానికై జానకమ్మ
గాన సుధను కోరి...
తమ లోకానికి
పిలుచుకుపోయారేమో ..??

# ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన




**సోంపేట, జులై 11 (వార్త):** ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని కొర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

డాక్టర్ ఎన్.రోషిని ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ఈ అంశంపై అవగాహన కల్పించారు. సిహెచ్ఓ మణిమాల,హెల్త్ ఎడ్యుకేటర్ వసంతకుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546